ఇలువేలుపు శ్రీ వెంకమ్మ పేరంటాలు ఆశీస్సులతో



"కుర్తాళం శంకరాచార్య" " పరమహంస" "జగద్గురు"
శ్రీశ్రీశ్రీ సిద్ధేశ్వరానందభారతీ మహాస్వామి వారి దివ్యాశీస్సులతో...



**డా. రాంభట్ల వేంకటరావు మెమోరియల్ ట్రస్ట్**
విశాఖపట్నం. వ్యవస్థాపక అధ్యక్షురాలు : రాంభట్ల సూర్యకాంతకామేశ్వరి
సెల్: 9393122394

---

# ఆహ్వానము



## కీ.శే. డా. రాంభట్ల వేంకటరావు
## (కుప్పిలి డాక్టర్) గారి

## 123వ జయంత్యుత్సవం

(ట్రస్ట్ 15వ వార్షికోత్సవము)

**తేది: 24, నవంబరు 2022, గురువారం, ఉ॥ 9.30 గం॥లకు**

**వేదిక:**
**శ్రీ లలితాపీఠం, లలితానగర్, విశాఖపట్నం.**

**కార్యక్రమం:**

## శ్రీ వేంకటేశ్వరశతకం - పుస్తకావిష్కరణ

(రచన: డా. రాంభట్ల వేంకటరాయశర్మ)

**&**

'శతావధాన శరచ్చంద్ర'

## శ్రీ తాతా సత్యసందీప్ శర్మ గారి

# "అష్టావధానం"

అందరూ ఆహ్వానితులే

# పుస్తకావిష్కరణ సభ:

ముఖ్యాతిథి & ఆవిష్కర్త:

"పద్మశ్రీ అవార్డు గ్రహీత" **డాక్టర్ ఎస్.వి. ఆదినారాయణరావుగారు**

డైరెక్టర్ జనరల్, ప్రేమాహాస్పటల్స్, విశాఖపట్నం.

ఆత్మీయాతిథి:

**ఆచార్య నిమ్మ వెంకటరావు గారు**

వైస్ ఛాన్సలర్, డా. బి.ఆర్. అంబేద్కర్ యూనివర్సిటీ, శ్రీకాకుళం.

సభాధ్యక్షులు:

'ఆచార్య సార్వభౌమ' **డా. వేదుల సుబ్రహ్మణ్యశాస్త్రి గారు**

విశ్రాంత ఆచార్యులు, తెలుగుశాఖ, ఆంధ్రాయూనివర్సిటీ, విశాఖపట్నం.

ప్రత్యేక అతిథి:

**"శతావధాని" శ్రీ తాతా సత్యసందీప్ శర్మ గారు**

యువావధాని, పరిశోధకులు, ఆంధ్రాయూనివర్సిటీ, విశాఖపట్నం.

తొలిప్రతి స్వీకర్త:

'సహజ జ్యోతిష్య పండిత' **శ్రీ తాతా వేంకటలక్ష్మీనరసింగరావు గారు**

విశ్రాంత వ్యవసాయ విస్తరణాధికారి, శ్రీకాకుళం.

సభానిర్వహణ:

**డా. పూడిపెద్ది కృష్ణకిరణ్ గారు**

సహాయాచార్యులు, గాయత్రీ ఇంజనీరింగ్ కళాశాల, విశాఖపట్నం.

# అష్టావధాన సభ:

**సంచాలకులు:**

'ఆచార్య సార్వభౌమ' **డా. వేదుల సుబ్రహ్మణ్యశాస్త్రి గారు**

విశ్రాంత ఆచార్యులు, తెలుగుశాఖ, ఆంధ్రాయూనివర్సిటీ, విశాఖపట్నం.

**అవధాని:**

"శతావధాన శరచ్చంద్ర", "మైసూరు దత్తపీఠ స్వర్ణకంకణ సత్కారగ్రహీత"

## "శతావధాని" శ్రీ తాతా సత్యసందీప్ శర్మ గారు

**యువావధాని, పరిశోధకులు, ఆంధ్రాయూనివర్సిటీ, విశాఖపట్నం.**

**పృచ్ఛకులు:**

| | | |
|---|---|---|
| **నిషిద్ధాక్షరి** | : | డా. రాంభట్ల వేంకటరాయశర్మ గారు |
| **సమస్య** | : | శ్రీమతి పూడిపెద్ది సుధారమణ గారు |
| **దత్తపది** | : | శ్రీ పూడిపెద్ది శివప్రసాద వేంకటేశ్వరశర్మ గారు |
| **వర్ణన** | : | శ్రీ రాంభట్ల సుబ్బలక్ష్మి గారు |
| **ఆశువు** | : | శ్రీమతి పిళ్ళా వేంకట కనకమహాలక్ష్మి గారు |
| **వారగణనం** | : | శ్రీ సుసరాపు శ్రీకాంత్ గారు |
| **వ్యస్తాక్షరి** | : | శ్రీమతి కన్నేపల్లి వరలక్ష్మి గారు |
| **అప్రస్తుతం** | : | డా. పూడిపెద్ది భరత్ కుమార్ గారు |

**వందన సమర్పణ:**

## రాంభట్ల సూర్యకాంత కామేశ్వరి గారు

డా. రాంభట్ల వేంకటరావు మెమోరియల్ ట్రస్ట్, విశాఖపట్నం.

మీ ఆగమనాభిలాషులు:

**రాంభట్ల బాలకృష్ణ శర్మ మరియు కుటుంబసభ్యులు**

కోవిడ్ నిబంధనలను పాటించవలెను. మాస్క్ తప్పక ధరించవలెను.

# డా. రాంభట్ల వేంకటరావు (కుప్పిలి డాక్టరు)

**1900 -1981**

**"కుప్పిలి డాక్టరు"** 1900 నవంబర్ 24న ఇప్పటి విజయనగరంజిల్లా "కెంగువ" గ్రామంలో జన్మించారు. తల్లిదండ్రులు వెంకన్న, సుబ్బమ్మలు. అసలు పేరు **రాంభట్ల వెంకటరావు**. ఉత్తరాంధ్ర శ్రీకాకుళం జిల్లా, ఎచ్చెర్ల మండలంలోని "కుప్పిలి" గ్రామంలో వృత్తిరీత్యా ప్రభుత్వవైద్యుడిగా సేవలందిచడంవల్ల "కుప్పిలి డాక్టరు"గా ప్రసిద్ధిపొందారు. మన దేశానికి స్వాతంత్ర్యం రాకముందే వైద్యం, సేద్యం, సాహిత్యం, స్వరాజ్యోద్యమాలలో ఉత్తరాంధ్రలో పేరెన్నికగన్న వ్యక్తి.

వెంకటరావు చదువుకోసమే వారి కుటుంబం విజయనగరంలో స్థిరపడింది. ప్రాథమిక, మాధ్యమిక విద్యాభ్యాసం అక్కడే పూర్తయ్యింది. సోమయాగం చేయడం వల్ల వెంకన్న, సుబ్బమ్మలు - వేంకట సోమయాజులు, సుబ్బసోమదేవి అయ్యారు. వెంకటరావు 14వ ఏట తల్లి సుబ్బమ్మ దివంగతులయ్యారు. సరైన వైద్యసదుపాయాలు లేకపోవడమే తల్లి మరణానికి కారణమని భావించి, ఆనాడే వైద్యుడవ్వాలని నిర్ణయించుకున్నారు. ఈ సంకల్పాన్ని నెరవేర్చుకోవాలని, ఎఫ్.ఏ. పూర్తి చేశారు. అతని ఇరవయ్యో ఏట సూర్యకాంతమ్మతో వివాహమైంది. "ఆంధ్ర మెడికల్ స్కూల్"నుండి 1926లో "ఎల్.ఎం.పి" పట్టా అందుకున్నారు. ఎక్కడైతే వైద్యం అందకుండా ప్రజలు ఇబ్బంది పడుతున్నారో, అక్కడ పనిచేయాలని వెంకటరావు నిర్ణయించుకున్నారు. మొదట ఒరిస్సా రాష్ట్రంలోని "కల్యాణ సింగుపురం"లో రెండు సంవత్సరాలు ప్రభుత్వవైద్యుడిగా, తరువాత విజయనగరంలోను పనిచేశారు. ఆ తరువాత కుప్పిలిలో రూరల్-డిస్పెన్సరీ ప్రభుత్వ వైద్యుడిగా నియమితులయ్యారు. ఆ చుట్టుపక్కల 14 పేటలకు ఏకైక వైద్యుడిగా వైద్యసహాయం అందిస్తూ "కుప్పిలి డాక్టరు" అయ్యారు. సాధారణ వైద్యచికిత్సల నుండి ప్రసూతివైద్యం వరకూ అన్నింటిలోనూ అందెవేసిన చేయి వెంకటరావు. చదువుకుంటున్నప్పటినుండే వెంకటరావుకు స్వరాజ్యభావనలు మెండుగా ఉండేవి. దేశభక్తిని చాటే మహాత్ముని ప్రసంగాలు, పర్యటనల ప్రేరణవల్ల ఎఫ్.ఏ. చదువుకుంటున్న రోజుల్లో "ఆంగ్ల పరీక్ష"ను బహిష్కరించారు. మహాత్మాగాంధీ నేతృత్వంలో బ్రిటిషుపాలనకు వ్యతిరేకంగా జరిపిన శాసనోల్లంఘన, ఉప్పు సత్యాగ్రహాల ప్రభావంతో కుప్పిలిగ్రామంలో "గాంధీ-ఇర్విన్ సాల్ట్‌ఫ్యాక్టరీ" పేరుతో ఉప్పుగల్లీని నెలకొల్పారు. ఉప్పు పండించి చుట్టుపక్కల గ్రామాలకు పంపించేవారు. భారత స్వాతంత్ర్యోద్యమంలో భాగంగా హిందీ నేర్చుకోమని తన చుట్టూ ఉండే ప్రతి ఒక్కరికి చెప్పి నేర్పించేవారు.

వెంకటరావుకు ఇంటినుండే సంస్కృతాంధ్ర సాహిత్యాలు పరిపూర్ణంగా పట్టుబడ్డాయి. అమరకోశం కంఠోపాఠం. **"రామం రామం దశరథసుతం ధార్మికం రాక్షసారిం"** వంటి శ్లోకాలు, **"రాజీవలోచన రమ్యగుణోపేత / రాక్షసాంతక సూర రామచంద్ర"** లాంటి సీసపద్యాలు, **"తలబోడి మొలబోడి తా జేసికొనగానె /దెయ్యాల యెకిమీని దెలియలేడు"** వంటి అచ్చతెలుగు పద్యాలను ఆశువుగా చెప్పారు. **"క్షీరసాగరమథనం"** అనే ద్వ్యర్థికావ్యం, అపూర్వకవిత్వ కార్యానుక్రమణిక, చాటువులు మొదలైనవి వెంకటరావు రచనలు. వైద్యం, మిగిలిన విషయాలలో ఎంత చురుకుగా పాల్గొన్నా వెంకటరావు వ్యవసాయం కూడా చేసేవారు. ఖగోళ శాస్త్రం, జ్యోతిషం, యోగవిద్య, మంత్రశాస్త్రం, రెండు చేతులతోనూ బొమ్మలు వేసే చిత్రలేఖనం, బొమ్మలు చెయ్యడం, చెక్కడం మొదలైన శాస్త్ర, కళారంగాలలో నిపుణులు. మనిషి పురోగతికి విద్య ప్రముఖసాధనమని అందరికీ విద్యాప్రాముఖ్యాన్ని తెలియజేశారు. అందరికీ ఉచితంగా వైద్యం చేశారు.

మార్గనిర్దేశకులుగా ఎంతోమందిని తీర్చిదిద్దిన వెంకటరావు, 1981 సెప్టెంబర్ 16న విశాఖపట్నం కె.జి.హెచ్. ఆసుపత్రిలో తన 81వ ఏట స్వర్గస్తులయ్యారు.